
# అనురాగ జలధి

## బి. పద్మజ



ఆకాశంలాగే అనురాగం కూడా ఎక్కడైనా ఒకటేనని అనిపిస్తుంది. ఏ భాషలోనైనా, ఎవరికైనా ప్రేమ, అభిమానం. ఇష్టంలాంటి పదాలకున్న అర్థం, విలువ అమూల్యమైనవే, అపురూపమైనవే.

డౌన్‌టౌన్ సెయింట్ క్లెయిర్ స్ట్రీట్‌లోని 'పిజ్జా హట్'లో లంచ్ కొంటూంటే అనుకోకుండా కనిపించింది సుసాన్.

"హాయ్, మమ్తా! నీ కోసం టూ టైమ్స్ ఫోన్ చేశాను. ఎక్కడికెళ్లావు? మెసేజ్ కూడా చూళ్లేదా .... ఇక్కడ కనిపిస్తావనుకోలేదు .... ఏమిటీ విశేషాలు?" అంటూ ప్రశ్నలు కురిపించింది.

"ఏం లేదు, స్టడీస్‌తో కొంచెం బిజీ. ఫోన్ మెసేజెస్ కూడా చెక్ చేయలే దీ మధ్య! బుక్స్ కొనాలని ఇటు వచ్చాను!" అన్నాను.

"నీతో చాలా మాట్లాడాలి, మమ్తా! నిన్ను బాగా మిస్ అవుతున్నాను. నీవేమో బిజీ .... ఎప్పుడూ పుస్తకాలూ, చదువేనా! కొంచెం ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండాలి. సరే, అవన్నీ నా కొదిలేయ్! నేను రేపు మార్నింగ్ వచ్చి ఇంటికి తీసుకెళ్తా, అక్కడే లంచ్! తరువాత మనం ఓచోటి కెళ్తున్నాం. అక్కడ నీకో అద్భుతం చూపిస్తా!

"నీ వింక ఏమీ మాట్లాడక సరే ననాలి, తప్పదు! అన్నీ నేనే డిసైడ్ చేసేశాను. నీ

ఛాయిస్ ఇస్తే ఇక అంతే! అన్నట్టు నీ కొత్త స్టూడెంట్స్ ఎలా ఉన్నారు? నేను ఇంటర్నెట్ బాగానే ఎక్స్ప్లోర్ చేస్తున్నా. ఫర్ దట్ ఐ షుడ్ బి థాంక్‌ఫుల్ టు యూ!" అంటూ ఎడతెగని ప్రవాహంలా కబుర్లు చెప్పేస్తోంది సుసాన్.

సుసాన్ ఎప్పుడూ అంతే. మంచి మాటల పోగు.

చాలా సరదాగా ఉంటుంది. నవ్వుతూ, తుళ్లుతూ ఆనందానికి ప్రతీకలా ఉంటుంది. అందుకే తనంటే నా కిష్టం.

ఈ బిజీ, హడావుడి లైఫ్‌లో నాకో పెద్ద రిలీఫ్ సుసాన్ స్నేహం. తరచుగా ఏదో ఒక టైమ్‌లో ఫోన్ చేసి పలకరిస్తూ, నా యోగక్షేమాలు కనుక్కుంటూ, అప్పుడప్పుడూ నన్ను లంచ్‌లకు, థియేటర్లకు లాక్కెడుతూ, నా క్కూడా తన సరదాలను, సంతోషాలను పంచిపెడుతూ ఉంటుంది.

ఎప్పుడూ ఇలాగే సడెన్‌గా ప్రోగ్రామ్స్ ఫిక్స్ చేయడం సుసాన్‌కు చాలా ఇష్టమైన పనులలో ఒకటి.

సుసాన్ నాకు ఒక స్టూడెంట్‌గా పరిచయం.

ఆరు నెలల క్రితం టొరొంటో కమ్యూనిటీ స్కూల్‌లో వలంటరీ ఇన్‌స్ట్రక్టర్‌గా ఇంట్రడక్షన్ టు కంప్యూటర్స్ అండ్ ఇంటర్నెట్ కోర్స్ టీచ్ చేస్తున్నాను. దాదాపు పదహారుమంది ఉన్నా రా బాచ్‌లో. అందరూ నలభై పైబడ్డవారే. అయినా ఈ కోర్స్‌లో చేరేది అందరూ పెద్దవాళ్లే. లేకపోతే ఈ తరం వారికి కంప్యూటర్స్, ఇంటర్నెట్ తెలియకపోవడమేమిటి?

అందులో చాలామందికి కీబోర్డింగ్, మౌస్ ఆపరేషన్ మొదలుకొని చెప్పాల్సి వచ్చింది. మరీ అరవైలో ఉన్నవాళ్లు నలుగురున్నారు. అయితే అందరూ ఉత్సాహంగా, కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తితో ఉన్నారు. మొదట్లో కొద్దిగా కష్టమనిపించినా రెండో రోజుకు అలవాటు పడిపోయాం నేనూ, వాళ్లూనూ ...

వారానికి మూడు క్లాసులు. కోర్స్ రెండు వారాలే. గురు, శుక్రవారాలు సాయంకాలం ఐదు నుండి ఏడు దాకా, శనివారం మార్నింగ్ తొమ్మిది నుండి మధ్యాహ్నం ఒకటిదాకా క్లాసులుండేవి.

మొదటివారం శుక్రవారం క్లాస్ అవగానే ఇంటికెళ్లిపోదామా, ఇక్కడే డిన్నర్ చేసి వెళ్దామా అని ఆలోచిస్తూ సబ్‌వే వైపు వెళ్తుంటే సుసాన్ కలిసింది.

తనతో డిన్నర్ చేయమని ఆహ్వానించింది. సరేనన్నాను.

జెరాడ్ స్ట్రీట్‌లోని ఇండియన్ రెస్టారెంట్‌కు వెళ్దామని, తనకు దోసె చాలా ఇష్టమని అంది.

టి.టి.సి. పార్కింగ్ ప్లేస్ నుండి కారు తీస్తూ, "కమాన్, మమ్తా! డోంట్ వర్రీ! ఐ విల్ డ్రాప్ యు అట్ యువర్ ప్లేస్! చీర్ అప్!" అంటూ గలగలా మాట్లాడటం మొదలెట్టింది.

రెస్టారెంట్‌లో డిన్నర్ ముగిసేసరికి సుసాన్ తన గురించి, తన ఫామిలీ గురించీ విశేషాలన్నీ చెప్పేసింది. ఆపాటికే ఇద్దరిమధ్యా చనువు పెరిగి ఓల్డ్ ఫ్రెండ్స్‌లాగా మాట్లాడుకోసాగాం.

ఇంటికెళ్లే దారిలో ఇంటర్నెట్, ఈమెయిల్ గురించి నేను వివరాలు చెబుతూంటే, చాలా ఆసక్తిగా వింటూ తనకున్న డౌట్స్ క్లియర్ చేసుకుంది. నన్నింటి దగ్గర వదిలేసి "నైస్ టు హావ్ యూ ఓవర్ డిన్నర్! సీ యూ!" అంటూ గుడ్ నైట్ చెప్పి వెళ్లిపోయింది.

మర్నాడు ఉదయం క్లాసు చాలా ఉత్సాహంగా గడిచింది. ఈ-మెయిల్ గురించి వివరించి, అందరిచేత మెయిల్ అకౌంట్స్ క్రియేట్ చేయించాను. ఒకరికొకరు మెయిల్స్ పంపుకుని, అవి చదువుకుని చాలా సంబరంగా "ఓహ్! ఈ-మెయిల్ పంపడం ఇంత సులభమనుకోలేదు!" అంటూ ఆశ్చర్యపోయారు.

"విలియం అంటే ప్రేమ ఉంది. కానీ మైఖేల్ మీద అంతకన్నా గాఢంగా మమత ఉండేది. తెలిసీ తెలియని తనమో ఏమో, ఒక్కసారిగా చిన్ననాటి చెలిమికి దూరం కావడాన్ని తట్టుకోలేకపోయేదాన్ని."విలియం అంటే ప్రేమ ఉంది. కానీ మైఖేల్ మీద అంతకన్నా గాఢంగా మమత ఉండేది. తెలిసీ తెలియని తనమో ఏమో, ఒక్కసారిగా చిన్ననాటి చెలిమికి దూరం కావడాన్ని తట్టుకోలేకపోయేదాన్ని....."

తర్వాత ఈ-గ్రీటింగ్స్ గురించి చెప్పి నాలుగైదు పాపులర్ గ్రీటింగ్ సైట్స్ చూపించేసరికి ఆవేళ్టి క్లాసు పూర్తయింది.

ఈలోగా, "మమ్తా! వెయిట్! నిన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను. ఈవేళ ఈవెనింగ్ ఓ పార్టీకెళ్లాలి. లేకపోతే నీతో గడిపేదాన్ని ... నీ దగ్గర చాలా విషయాలు నేర్చుకోవచ్చు. నిన్న ఎన్ని కొత్త విషయాలు తెలిసాయో ... రా మరి, వెళ్దాం!" అంటూ పార్కింగ్‌వైపు దారితీసింది సుసాన్.

ఆ పై ఆదివారం వాళ్లింటికి లంచ్‌కి ఆహ్వానించింది. తన భర్త, పిల్లలతో పరిచయం.

అలా సుసాన్‌తో, ఆ కుటుంబంతో ఓలాంటి అనుబంధం ఏర్పడింది నాకు.

అన్నట్టుగానే ఆ మరుసటి ఉదయం వచ్చి నన్ను హడావుడి పెట్టేసింది సుసాన్.

"మమ్తా! నిన్ను ఎక్కడికి తీసుకెళ్తున్నానో తెలుసా, రాత్రేమైనా దాని గురించి ఆలోచించావా? అసలు ఎక్కడికీ, ఏమిటీ అంటూ కొంచెమైనా ఎగ్జయిట్ అవ్వవా?"

"ఎలాగూ వెళ్తున్నాం కదూ ... తెలుస్తుందిగా!" నవ్వుతూ అన్నాను.

"అబ్బ ... ఇలా ఇంత కూల్‌గా, క్వైట్‌గా ఎలా ఉంటావో ...! అందుకే నీవంటే నాకిష్టం. ఏమీ లేదు ... నీకు మా కంట్రీ సైడ్ చూపెడతాను. ఇంకా చాలా చాలా చూపెడతాను...!"

సరేనంటూ వెళ్లి సుసాన్‌తోపాటు కారులో కూర్చున్నాను.

మొదట తన ఇంటికి లంచ్‌కి వెళ్లాం.

ఇంట్లో ఎవ్వరూ లేరు. సుసాన్ కూతురు ఫ్రెండ్‌తో వీకెండ్ గడపడానికి వెళ్లిందట. వాళ్లబ్బాయి శని, ఆదివారాలు పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఇక సుసాన్ భర్త విలియం బిజినెస్ టూర్‌లో ఉన్నారట.

ఇవన్నీ చెప్పి, "ఈ రెండు రోజులూ మనవే! హేపీగా అలా అలా తిరిగేద్దాం! నీ వింక నా స్టడీస్, బుక్స్, నోట్స్ ... ప్రిపరేషన్ అంటూ వల్లెవేయకు! ఓ వీకెండ్ సరదాగా గడిపేస్తే ఏమీ కాదు. అయినా నీలా అంత దీక్షగా అస్తమానం పుస్తకాలతో కాలం గడిపేవారి నెవరినీ చూడలేదు నేను!" అంటూ నవ్వుతోంది సుసాన్.

నేనూ నవ్వాను తనతోపాటు.

లంచ్‌కు గార్లిక్ బ్రెడ్, పొటాటో సలాడ్, టమాటో సూప్, టోస్టెడ్ బేగల్, ఆపిల్ పై పెట్టింది.

తరువాత కాఫీ తాగి ఓ అరగంట రిలాక్స్ అయ్యి బయలుదేరాం. ఏవేవో కబుర్లు చెప్పుకుంటూండగానే సిటీ దూరమైపోయింది.

హై వే మీద జాగ్రత్తగా డ్రైవ్ చేస్తోంది సుసాన్, ఓ వైపు నాతో మాట్లాడుతూనే.

మా మాటలలోనే రెండు గంటల ప్రయాణం సరదాగా సాగిపోయింది.

ఇంతలో "ఆకలిగా ఉంది, మెక్‌డొనాల్డ్స్‌లో మఫిన్ తిని, కాఫీ తాగాలి!" అంది సుసాన్.

ఆ తరువాత కూడా మా పయనం హుషారుగా సాగింది. సుసాన్‌కు 'అంత్యాక్షరి' ఆట

గురించి వివరించి ఇద్దరం ఆ ఆట మొదలెట్టాం. ఓపక్క కారు డ్రైవ్ చేస్తూనే, మరోపక్క ఆటకోసం పాటలు వెతుక్కుంటూ పట్టుదలగా పాడుతోంది సుసాన్. చివరకు ఇద్దరమూ సమ ఉజ్జీలమేనని తేల్చేసి మా ఆట ముగించేశాము.

'ఆట్టావా'కు దగ్గరలో ఉన్న ఓ చిన్న టౌన్ చేరాం.

సాయంకాలం ఆరు గంటలవుతోంది. ఆకాశమింకా ప్రకాశవంతంగా ఉంది. చీకటి ఛాయలేవీ కానరావడంలేదు.

ఎటు చూసినా విశాలంగా, వినీలంగా ఆకాశం కనిపిస్తూ ఉంటే ఏదో తెలియని ఆనందం వెల్లువై ఎదలో కదులుతోంది.

సువిశాలంగా, నిశ్శబ్దంగా ఉన్న రోడ్ల మీదుగా పయనించి ఓ పెద్ద భవనం ముందు ఆగింది మా కారు.

అదొక చర్చ్.

మౌనంగా, సుసాన్ వెంట చర్చిలోకి అడుగుపెట్టాను.

ఆ వాతావరణంలో ఎంతో ప్రశాంతత.

గంభీరంగా ఉన్న ఆ చర్చి భవనం, స్వచ్ఛమైన ఆ పరిసరాలు ఏవో తెలియని లోకాలలో విహరిస్తున్న అనుభూతిని కలుగజేస్తున్నాయి.

చర్చి లోపల బాల ఏసు, జీసస్‌ల తైలవర్ణ చిత్రాలు ఎంతో సుందరంగా ఉన్నాయి. జీసస్ జీవితంలోని ముఖ్యఘట్టాలను వర్ణించే ఒక్కో చిత్రం ఒక్కో సజీవ కావ్యంలా ఉండి ఆ కళాకారుని ప్రతిభను ప్రతిబింబిస్తున్నాయి.

చర్చ్ అంతర్భాగాన మేరీమాత విగ్రహం ఉంది. దానిముందు వెలిగించిన కొవ్వొత్తులు ఎన్నో ఉన్నాయి. ఆ వెలుగుల కాంతిలో మేరీమాత మొహం అద్భుతంగా అగుపిస్తోంది. తన్ను నమ్మేవారికి ఆ మొహంలో దైవాంశ కనిపిస్తుందనడంలో సందేహం లేదు.

అక్కడక్కడా బెంచీల మీద కూర్చున్నవారు మౌనంగా ప్రార్థనలలో మునిగి ఉన్నారు.

లోపల ఓ వైపుగా పొడవాటి టేబుల్‌మీద ఓ టేకుపెట్టె ఉంది. దాని చెక్కడం చాలా చక్కగా ఉంది. పెట్టె పైభాగాన సన్నటి గీతలా ఓ రంధ్రం ఉంది. అది హుండీయో మరేమిటో నా కర్థం కాలేదు.

అదే టేబుల్‌మీద ఓ మూలగా చిన్న కాగితపు ముక్కలు, కొన్ని పెన్సిళ్లు చక్కగా అమర్చి ఉన్నాయి.

సుసాన్ వెళ్లి ఓ మూలగా ఉన్న బెంచీమీదకూర్చుని నిశ్శబ్దంగా ధ్యానం చేస్తోంది. నేనూ మౌనంగా ఆమె పక్కనే కూర్చున్నాను.

కొన్ని నిమిషాల తర్వాత మెల్లగా లేచి అక్కడున్న కొవ్వొత్తులలో ఒకదాన్ని వెలిగించి మేరీమాత విగ్రహంముందుంచింది.

ఆ తరువాత టేబుల్ మీదున్న కాగితమ్ముక్క ఒకటి తీసుకుని, దానిపై ఏదో వ్రాసింది. ఆ పై ఆ కాగితాన్ని జాగ్రత్తగా మడిచి, తీసుకెళ్లి అక్కడున్న పెట్టెలో వేసింది.

నా దగ్గరకొచ్చి చిన్నగా గొంతు తగ్గించి అంది "ఈ చర్చి చాలా మహిమ కలది. మనం ఏదైనా కోరుకుని, ఆ కోరిక కాగితమ్మీద రాసి ఈ బాక్స్‌లో వేసి నివేదించుకుంటే తప్పక అది నెరవేరుతుంది. నా విషయంలో ఇది నిజమైంది. నీవు కూడా అలా చేసి చూడు, నీ కోరిక తప్పక తీరుతుంది."

సుసాన్ నమ్మకాన్ని కాదనడం ఇష్టంలేక నేను ఆమె చెప్పినట్టుగానే చేశాను.

ఆ తర్వాత కాసేపు చర్చిలో కూర్చుని బయటకొచ్చేశాం.

"ఇప్పుడు మనం ఓ అరగంటలో 'అట్టావా' వెళ్లిపోవచ్చు. రాత్రి అక్కడేదైనా హోటల్‌లో ఉందాం. పొద్దున్నే సిటీ చూసేసి లంచ్ తరువాత బయలుదేరితే సాయంత్రానికల్లా ఇల్లు చేరుకుంటాం, సరేనా!"

"ఓకే! అయినా, ప్రోగ్రామ్ ఫిక్స్ చేసింది నువ్వు! ఇక నీ వేమన్నా నేను సరే ననక ఏమంటాను?" నవ్వుతూ అన్నాను నేను.

అనుకున్నట్టుగానే 'ఆట్టావా'లో రూమ్ తీసుకున్నాం. డిన్నర్ తర్వాత చెరో బిగ్ కాఫీ పట్టుకుని రూమ్ కొచ్చి కూర్చున్నాం.

నెమ్మదిగా కాఫీ తాగుతూ చెప్పడం మొదలుపెట్టింది సుసాన్.

"మమ్తా! (అలా కాదు, 'మమతా' అనాలని చాలాసార్లు చెప్పాను. అయినా అలాగే పిలుస్తుంది) నీకు తెలుసా, నా పెళ్లప్పుడు నాకు ఇరవై ఏళ్లు. మమ్మీ, డాడీ, మైఖేల్, నా స్కూల్ తప్ప ఇంక వేరే ప్రపంచం గురించి తెలియదు నాకు.

"ఒక ఫామిలీ గెట్ టు గెదర్‌లో నన్ను చూసి చాలా ఇష్టపడి మా పేరెంట్స్ పర్మిషన్ తీసుకుని నన్ను పెళ్లాడాడు విలియం. అప్పటిదాకా నా జీవితమంతా మాంట్రియాల్‌లోనే గడిచింది.


"పెళ్లయిన రెండువారాలకే ఆట్టావా వచ్చేశాను విలియమ్‌తో. వచ్చానే కానీ, నా మనసక్కడే వదిలేసి వచ్చాను. ఎప్పుడూ మా ఇల్లు, చిన్నప్పటి సంగతులు, మైఖేల్‌తో అనుబంధం గుర్తు వచ్చేవి. విలియమ్‌కు నేనంటే ఎంతో ప్రేమ. నా కోసం, నా సంతోషం కోసం ఏమైనా చేసేవాడు.

"నా బెంగ తగ్గించాలని ఏవేవో ప్రయత్నాలు చేసేవాడు. నన్ను రోజూ బయటికి తీసుకెళ్లేవాడు. రెస్టారెంట్లకు, సినిమాలకు, షాపింగ్‌లకు ... మేము తిరగని ప్లేస్ అంటూ లేదు. అయినా నాలో ఏదో తెలియని వెలితి. ముఖ్యంగా నేను మైఖేల్‌ను చాలా చాలా మిస్ అయ్యేదాన్ని. మైఖేల్ నాకన్నా రెండేళ్లు పెద్ద అంతే.

"నాకు ఊహ తెలిసినప్పటి నుండి నాకు ఫ్రెండ్, గైడ్, అన్నీ మైఖేలే. నేను నేర్చుకున్న ప్రతి కొత్త విషయమూ మైఖేల్ దగ్గర్నుండే. నాకు స్కూలు పరిచయం చేయడం మొదలుకొని ఫెయిరీ టేల్స్ చదివించడం, బెడ్ టైమ్ స్టోరీస్ వినిపించడం, స్కీయింగ్, స్కేటింగ్ ప్రాక్టీస్ చేయించడం వరకూ అన్నీ మైఖేల్ పనులే. ఒక్క మాటలో చెప్పాలంటే నా బాల్యమంతా మైఖేల్ చుట్టూ పెనవేసుకుపోయింది.

"మైఖేల్ లేని జ్ఞాపకం నా స్మృతిపుటలలో ఒక్కటి కూడా లేదు. అలాంటి మైఖేల్‌ను గురించి మాట్లాడుతూంటె విలియం ఈర్ష్యగా ఫీలవుతున్నట్టు అనిపించేది. అలాంటప్పుడు చాలాచాలా కోపం వచ్చేది.

"ఇతనెందుకిలా పొసెసివ్‌గా ఫీల్ అవుతాడు? అయినా మైఖేల్ నా అన్నయ్య. మొదటి నుండి నాకు అన్నీ మైఖేలే. నన్ను చాలా ఇష్టంగా, ప్రేమగా చూసుకునేవాడు. అలాంటప్పుడు నేను మైఖేల్‌ను అభిమానిస్తుంటే ఇతనికెందుకు జెలసీ? అనుకునేదాన్ని. ఎవరైనా పిల్లలు స్కూల్ కెళ్తూనో, వస్తూనో ఉంటే వెంటనే నా చిన్నప్పటి స్కూలు, ఆ తాలూకు జ్ఞాపకాలు వరదలా పొంగుకొచ్చేవి. ఆ సంగతులన్నీ విలియమ్‌కు చాలా ఉత్సాహంగా చెప్పుకొచ్చేదాన్ని. మొదటినుండి కూడా నేను కబుర్లపోగునే! అలాగే ఆ ఉత్సాహంతో ఒక్కోసారి



ఇలా రిజిస్టర్ ఆఫీసులో పెళ్లయిందో, లేదో అలా లాయర్‌దగ్గరకు వచ్చి తనకు విడాకులు కావాలని కోరింది గిరిజ.

"మరీ ఇంత తక్కువ సమయంలోనా...అయినా, విడాకులు కావాలని ఎందుకు కోరుకుంటున్నావు?" అడిగాడు లాయర్.

"రిజిస్టర్ ఆఫీసులో సంతకం చేసేటప్పుడు నాకంటే పెద్ద అక్షరాలతో సంతకం చేశాడు ఆయన." చెప్పిందామె.

కె.వి. మధుసూదనరావు, కాకినాడ

చెప్పిన విషయాలే మరీ మరీ చెప్పేదాన్ని. అయినా విలియం ఆసక్తిగా వినేవాడు.

"కానీ నాకెందుకో పదేపదే నేనిలా చిన్నప్పటి ముచ్చట్లూ, వాటిల్లో అంతర్లీనంగా కనిపించే మైఖేల్ సంగతులు చెబుతూండటం విలియమ్‌కు నచ్చడంలేదేమో అనిపించేది. ఆ క్షణంలో ఇంకెప్పుడూ ఇలా మాట్లాడకూడదు అని గట్టిగా అనుకునేదాన్ని. అయితే అది ఆ కొద్దిసేపు మాత్రమే! గడచిన ఇరవై ఏళ్ల జీవితంలో ఎన్ని సంఘటనలో, ఎన్నెన్ని జ్ఞాపకాలో, ఎన్ని అనుభవాలో ... మరెన్ని అనుభూతులో! అన్నింటి వెనుకా మమ్మీ, డాడీలకన్నా ఎక్కువగా మైఖేల్ ఉన్నాడన్న సంగతి ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదనుకుంటాను! 'ఏమిటీ జీవితం? ఉన్న అనుబంధాలను దూరం చేసి, కొత్త బంధాలను వేస్తుందెందుకని?' అనిపించేది ఒక్కోసారి.

"విలియం అంటే ప్రేమ ఉంది. కానీ మైఖేల్‌మీద అంతకన్నా గాఢంగా మమత ఉండేది. తెలిసీ తెలియని తనమో ఏమో, ఒక్కసారిగా చిన్ననాటి చెలిమికి దూరం కావడాన్ని తట్టుకోలేకపోయేదాన్ని.

"ఈలోగా మైఖేల్ యూనివర్సిటీ చదువు పూర్తయింది. ఒక ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌లో చేరాడు. వాళ్ల మిషన్‌లో భాగంగా ఆసియా దేశాలలో విద్యావ్యాప్తికోసం మలేషియా వెళ్లాడు. వెళ్లేముందు అన్ని వివరాలతో లెటర్ రాశాడే కానీ, నన్ను చూడటానికి రాలేకపోయాడు.


"క్రిస్మస్‌కైనా మైఖేల్‌ను చూడచ్చు అని ఎంతో ఆశ పెట్టుకున్న నేను, ఈ లెటర్ చదవగానే బాగా డీలా పడిపోయాను. ఇంకో రెండేళ్లదాకా మైఖేల్ ఇటు రాకపోవచ్చు. అన్ని రోజులు తనను కలవలేకపోతానే అన్న తలంపుకే ప్రాణం పోయినట్టు అనిపించేది. నా ఈ బాధను విలియమ్‌కు కూడా చెప్పుకోలేదు. మౌనంగా నాలోనే దాచుకున్నాను. క్రిస్మస్‌కు రమ్మని మమ్మీ నుండి లెటర్ వచ్చింది. రాలేనని, ఇక్కడే సెలబ్రేట్ చేసుకుంటున్నానని సున్నితంగానే తిరస్కరించాను. విలియమ్ కూడా ఏమీ అనలేదు ఈ విషయంలో 'నీ ఇష్టం' అన్నాడంతే.

"మైఖేల్ లేకుండా మొదటి క్రిస్మస్ అది.

"న్యూ ఇయర్ కూడా వచ్చి వెళ్లింది.

"మనసులో ఎలా ఉన్నా ఉత్సాహంతో అన్ని సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నాను.

"ముందులా మైఖేల్ గురించీ, మా చిన్ననాటి ముచ్చట్ల గురించి ఏకధాటిగా మాట్లాడటం కూడా తగ్గిపోయింది. అంతమాత్రాన మైఖేల్ స్మృతులను విస్మరిస్తున్నానని కాదు. విలియం నన్ను చాలా లాలనగా, ఆప్యాయంగా చూసుకుంటున్నాడు.




క్లాసు టీచర్ అంది పిల్లలతో...
"మీరందరూ కలసి ఆడుకోవాలి; కలసి చదువుకోవాలి; కలసి పాడుకోవాలి."
ఓ కుర్రాడు లేచి అడిగాడు: "కలసి పరీక్ష రాసుకోనిస్తారా?"

కె.వి. మధుసూదనరావు, కాకినాడ

ఒకరోజు సిటీకి దగ్గరగా ఉన్న ఈ టౌన్‌కు వచ్చాం సరదాగా, ఇక్కడున్న చర్చి గురించి తెలిసి చూడాలనిపించింది. విలియమ్‌ని అడిగితే సరేనని తీసుకొచ్చాడిక్కడికి.

"మొదటిసారి చూడగానే ఈ చర్చి పరిసరాలు, ప్రశాంత వాతావరణం చాలా నచ్చాయి నాకు. అప్పుడే మన కోరికలను రాసి నివేదిస్తే తప్పక నెరవేరుతాయని తెలిసింది. మేమిద్దరం ప్రయత్నించి చూద్దామనుకున్నాం. ప్రార్థన చేసుకున్న తర్వాత ఇరువురం చెరో కాగితం మీదా మా కోరికలు రాసి బాక్స్‌లో వేశాం.

"తర్వాత ఇంటికెళ్లే దారిలో విలియం అడిగాడు నే నేమి కోరుకున్నానని! తను ఏం కోరుకున్నాడో చెబితే, నేనూ చెబుతానన్నాను.

"తప్పక చెబుతాను, నీకన్నా నా కెవరున్నారిక!" అన్నాడు. ఎందుకో విలియం మాటలలో ఎనలేని అనురాగం, ఆత్మీయత కనిపించాయి నా కా క్షణంలో.

"నేను చెప్పాను 'నాకు త్వరలో మైఖేల్‌ను చూపించమని!' కోరుకున్నానని.

"ఒక్క క్షణమాగి చెప్పాడు విలియం 'సుసాన్ కోరుకున్నవి పొందేలా చూడమన్నదే' తన కోరికని. అప్రయత్నంగా నా కళ్లు చెమ్మగిల్లాయి విలియం నా పట్ల పెంచుకున్న అనురాగానికి. ఒక్కసారిగా మనసు మూగపోయింది. ఇంక మాటలేమీ లేనట్లు మౌనంగా ఉండిపోయాను.

"నా మనసు అర్థం చేసుకున్నట్లు ఆప్యాయంగా నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు విలియం!" చెప్పడం ఆపింది సుసాన్.

ఆసక్తిగా వింటున్న నేను ఏమైందన్నట్టుగా తన మొహంలోకి చూశాను.

తడి కళ్లతో, మొహం అదోలాంటి కాంతితో వెలిగిపోతుండగా నావైపు ఆప్యాయంగా చూస్తూ చెప్పడం కొనసాగించింది సుసాన్.

"ఆ తర్వాత ఏమైందో తెలుసా, మమ్తా! ... మరో నాలుగు నెలలకు నా పుట్టిన రోజుకు పది రోజులు ముందుగా 'అడ్వాన్స్ గిఫ్ట్' అంటూ విలియం నా చేతిలో పెట్టిన ఎయిర్ టికెట్స్ చూసి ఆశ్చర్యపోయాను.

"నీ బర్త్ డే మైఖేల్ సమక్షంలో జరుపుకోబోతున్నాం. మనం మలేషియా వెళ్తున్నాం! నేను మైఖేల్‌కు లెటర్ కూడా రాసేశాను. ఇక త్వరగా ప్రయాణానికి సిద్ధమవ్వాలి మనం!" అంటున్న విలియం మాటలకు నా హృదయం సంతోషంతో నింగి కెగసిందంటే నమ్ము ...

"అంతలోనే నాకు చర్చి సంఘటన గుర్తొచ్చింది. అంటే విలియం నేను ఏమి కోరుకున్నానోనని తెలుసుకున్నది కేవలం ఆసక్తితో కాదన్నమాట ... నా ఇష్టం, కోరిక తెలుసుకుని నా కిష్టమైనవన్నీ నా కందివ్వాలనే తపన పడుతున్న విలియంను చూస్తుంటే ఓవైపు అలవికాని ఆనందం, మరోవైపు అతనందించే అమూల్యమైన ప్రేమకు ప్రతిగా నేనేమీ చేయలేకపోతున్నాననే బాధ నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి!

"ఆ ప్రయాణం నిజంగా ఓ అద్భుతమైన అనుభవం! నన్నెంతో ప్రియంగా భావిస్తూ, నా ఆనందం కోసం, నా అనురాగం కోసం తపించే నా జీవన సహచరునితో, చిన్నప్పటి నుండి నాకు అవ్యాజ్యమైన అనురాగం, అభిమానం అందించిన నా సోదరుని కలుసుకోబోవడం .... ఆ సంతోషం నేను మాటలలో చెప్పలేను!

"ఒక్కసారిగా నా జీవితం ఆనంద నందనవనం అయిన అనుభూతి కలిగిందనుకో! ఆ క్షణమే నిర్ణయించుకున్నాను విలియమ్‌లాగే నేనూ ఉండాలని. అందుకే అప్పటి నుండి ఇప్పటి దాకా ఈ చర్చిలో నేను కోరిన కోరికలన్నీ ఒకటే! 'విలియమ్ ఆనందమే నా ఆనందం! మా అనురాగం ఇలాగే వెలగనిమ్మని' " అంటూ కథ ముగించింది సుసాన్.

అప్పుడే నాకు తెలిసింది 'అనురాగానికి ఎల్లలు లేవని! ఏ హృదయమైనా అనురాగమనే రాగంతో శ్రుతి కలిపి పలుకుతుందనీ!'

నిజం కదూ!

■